**Andhra Jyothi**

# కానిస్టేబుల్ ఉద్యోగాలకు వయోపరిమితి రెండేళ్లు పెంపు

ఈనాడు, అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో పోలీసు ఉద్యోగాల కోసం సన్నద్ధమవుతున్న యువతకు తీపికబురు. వివిధ పోలీసు విభాగాల్లో పోస్టుల భర్తీ కోసం ఏపీ పోలీసు నియామక మండలి ఈ ఏడాది జారీచేసిన నోటిఫికేషన్లలో నిర్దేశించిన వయోపరిమితిని రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్లు పెంచింది. ఈ మేరకు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వుల నేపథ్యంలో, 4,548 కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి జులై 22న ఇచ్చిన ప్రకటనను సవరిస్తూ నియామక మండలి ఛైర్మన్ అతుల్ సింగ్ శుక్రవారం సవరణ ప్రకటన విడుదల చేశారు. దీని ప్రకారం కానిస్టేబుల్ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవాలనుకునే అభ్యర్థులకు ఉండాల్సిన వయోపరిమితి వివరాలు..

★ జనరల్ అభ్యర్థులు: 18 నుంచి 24 ఏళ్లు ★ బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు: 18 నుంచి 29 ఏళ్లు ★ హోంగార్డులుగా పనిచేస్తున్న జనరల్ అభ్యర్థులు: 18 నుంచి 32 ఏళ్లు ★ హోంగార్డులుగా పనిచేస్తున్న బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు: 18 నుంచి 37 ఏళ్లు

**ఎస్ఐ పోస్టుల భర్తీకి రేపోమాపో ప్రకటన:** పోలీసు ఉద్యోగాలకు వయోపరిమితిని పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు వెలువరించడంతో ఒకట్రెండు రోజుల్లో ఎస్ఐ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేసేందుకు నియామక మండలి సన్నద్ధమవుతోంది.